


**తప్పలకు తావులేకుండా నామినేషన్ల స్వీకరణ**

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 03 డిసెంబరు , 2025 | పేజీలు : 06

# సిపిఐలో 20 కుటుంబాలు చేరిక...

## ఎర్ర కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు ఆగ్రామ సిపిఐ నాయకులు దండు వెంకటరమణ,మందుల పాండు. మునుగోటి దయాకర్ ఆధ్వర్యంలో సిపిఐలో చేరారు.ఈ సందర్భంగా ఎంఎల్సీ నెల్లికంటి సత్యం ఎర్ర కండువా కప్పి పార్టీలోకి సాదరంణగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంఎల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ. కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన కర్షక కార్మిక వర్గానికి అండదండగా ఉంటూ వారి శ్రేయస్ కొరకు పాటుపడుతుందని కొరటికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు పార్టీపై విశ్వాసంతో పార్టీలో రావడం శుభ పరిణామం అన్నారు ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు గ్రామానికి చెందిన నీతి నిజాయితీతో గ్రామ అభివృద్ధికి పాటు పడే నాయకులను గెలిపించాలని కోరారు. మన గ్రామానికి మంచి నాయకుడు ప్రజల పక్షాన నిలబడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతినిత్యం పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలని వారన్నారు. పార్టీలో చేరిన వారిలో దండు వెంకటరమణ,స్వప్న,అనంతమ్మ, భీమనపల్లి నరసింహ,కుప్పటి భూపాల్,దండు నవీన్,దండు సైదులు,దండు శ్రీను, ఆరె కంటి యుగంధర్, భీమనపల్లి నవీన్, తదితరులు పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, దండు యాదయ్య. రొమ్ముల యాదయ్య,మిర్యాల యాదయ్య, అద్దంకి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి

## ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** తెలంగాణ వాళ్ళ దిష్టి తగిలి కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోయాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తుఫాన్‌లో మునుగుతుంటే మేము ప్రకృతి అనుకున్నాం తప్ప ఆంధ్రప్రదేశ్‌ను తప్పుపట్టడం లేదు. అక్కడెక్కడో చెట్లు ఎండిపోతే మా దిష్టి తగిలిందని నిందించడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను వస్తె తెలంగాణలో కొన్ని ప్రాంతాలు మునిగిపోయినప్పటికీ అది ప్రకృతి వైపరీత్యం కింద భావించామే తప్పా మేము ఆంధ్రప్రజలను తప్పు పట్టలేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల భావంతో ఉండే రాష్ట్రాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి దేశంలో ఉన్నతంగా ఎదగాలని కోరుకోవలసిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి వివక్షపూరిత మాటలు మాట్లాడటవద్దని, విజ్ఞతగా వ్యవహరించాలని సూచించారు. మిత్రపక్షంకు బాధ్యత వహిస్తున్న తెలంగాణ బీజేపీ నాయకత్వం పవన్ వ్యాఖ్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు కలిగేలా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నందున వాటిని సంహరించుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించాలని కోరారు.




# ప్రసూతి వార్డులో పురుషులా..?

## సూపరింటెండెంట్‌పై కలెక్టర్ ఆగ్రహం

ఆసుపత్రిలో సిసి కెమెరాలు నిరంతరం పనిచేయాలి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ

# కనీస వేతనం రూ.26 వేలు

## ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనంతో కొత్త టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

## ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌లో కాలం చెల్లిన పాత ఏజెన్సీల టెండర్లను రద్దుచేసి సానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అందే విధంగా నూతన టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నూతన టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి కార్మికుల వేతనాలు పెంచాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా హాస్పిటల్‌లో ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్ పాండు నాయక్‌కి కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ (ఐహెచ్ఎఫ్ఎంఎస్) ద్వారా పారిశుధ్యం, భద్రత, రోగి సంరక్షణ నిర్వహణ కోసం మూడు సంవత్సరాల కాల వ్యవధితో రాష్ట్ర వ్యాప్తంగా టెండర్ నోటిఫికేషన్‌తో ఏజెన్సీలను ఎంపిక చేసే విధానం కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఏజెన్సీలు 2022లో ఎంపిక చేశారని వాటి కాల పరిమితి ముగిసి నెలలు గడుస్తున్న కొత్త టెండర్ల ప్రక్రియ ప్రారంభించలేదని, గత ప్రభుత్వం అప్పటి టెండర్ ముసాయిదాలో కార్మికులకు నష్టదాయకమైన అంశాలను జోడించడం చేత ఏజెన్సీ కాంట్రాక్టర్లకు దోచుకుని వెసులుబాటు కలిగిందని అన్నారు. కనుక టెండర్ గైడ్లైన్స్‌లో కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అందే విధంగా పండగ, జాతీయ, సెలవులు పొందుపరుస్తూ న్యూ టెండర్ పాలసీని విడుదల చేయాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు గుండు వాణి, నీలం నరసింహ, సోమ నరసయ్య, బట్టుపల్లి లావణ్య, శారదా, లలిత, సులోచన, భారతమ్మ, హేమలత, విజయలక్ష్మి , సురేఖ, శేఖర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# మూడవ విడత నామినేషన్‌లకు సర్వం సిద్ధం

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు ఏర్పాట్లు చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు చౌటుప్పల్, నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మోటకొండూర్ మండలాలకు సంబంధించి 124 గ్రామపంచాయతీలు, 1086 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియకి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని, నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మా త్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

## హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్లచెర్వు) :** మేళ్లచెరువు గ్రామంలో దక్షిణ కాశీగా వెంచేసియున్న శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవస్థానమునకు కార్తీక మాసంలో హుండీ ద్వారా వచ్చిన కానుకలను లెక్కించగా రూ.2లక్షల 30వేల ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగెళ్ళ శంభిరెడ్డి తెలిపారు. ఇట్టి హుండీ ద్వారా వచ్చిన కానుకలు 2 నెలల 25 రోజులవని చెప్పారు. ఇట్టి లెక్కింపు పర్యవేక్షణ అధికారిగా జిల్లా సహాయ కమీషనర్ కె భాస్కర్ పాల్గొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ధర్మకర్తలు కమతం శ్రీను, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, శంకర్, చిన్న పొంగు బాబు, శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు అందించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత పది నెలల నుంచి పెండింగ్‌లో తమ జీతాలను చెల్లించాలని పలువురు సీడీపీవో కార్యాలయాల్లో అద్దె వాహనాల్లో నడుపుతున్న కారు డ్రైవర్లు మంగళవారం ప్రిన్సిపల్ సెక్రటరీ అనితారామచంద్రన్‌ను, డైరెక్టర్ శృతి ఓజాను కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. మా ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోని పెండింగ్ బిల్లులను చెల్లించి ఆదుకోవాలని కోరారు. వాహనాల జీతాలను, ప్రస్తుత పెట్రోల్, డీజిల్ మార్కెట్ రేట్లకు అనుగుణంగా చెల్లించాలని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కోటి ముత్యం, కుంచం శ్రీనివాస్, సైదులు, శ్రీశైలం, శ్రీకాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలంటే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామపంచాయతీల్లో నామినేషన్లు కొనసాగగా నల్లమోతు సిద్ధార్థ హాజరై బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులతో కలిసి రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు అందచేశారు. కార్యక్రమంలో ఎండి.మోసిన్‌అలీ, చిర్ర మల్లయ్యయాదవ్, కట్టా మల్లేష్‌యాదవ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, జడ మట్టయ్య, మిర్యాల మధుసూదన్, దైద జాన్సన్, నక్క నాగరాజు, పుట్టల సందీప్, కర్ర ఇంద్రారెడ్డి, గౌరు శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను ప్రజలు సర్పంచ్‌గా గెలిపించినట్లయితే గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సీపీఎం బలపరిచిన అభ్యర్థి చిరుమల్ల భిక్షం అన్నారు. మంగళవారం ఆయన నామినేషన్ దాఖలు చేసి మాట్లాడారు. గతంలో ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేశానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేశానన్నారు. ఎన్నికల్లో గెలిపించినట్లయితే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



# అతివేగానికి ఓ నిండు ప్రాణం బలి...

### ట్రాక్టర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి..





**ప్రజాపక్షం/అర్వపల్లి :** మితిమీరిన వేగంతో ట్రాక్టర్ ఢీ కొట్టడంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన అర్వపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గద్దగూటి మల్లయ్య (45) ఫణిగిరి సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం తన సోదరుడైన మహేష్ కుమారుడి పుట్టిన రోజు వేడుకను మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో వేడుక నిర్వహిస్తున్నారు. బైక్‌పై సూర్యాపేట వైపు ఫంక్షన్ హాల్‌కు వెళ్తుండగా తన వెనుక నుండి అతివేగంతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో మల్లయ్య బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోయి ఇసుక ట్రాక్టర్ మీదుగా పోవడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. మరో వైపు శుభకార్యం కోసం వచ్చిన తమ బంధువులు ఈ వార్త వినడంతో కొద్ది క్షణాల క్రితం తముతో ఉన్న వ్యక్తి మృతి చెందడంతో బంధువులు, కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అర్వపల్లి ఎస్ఐ సైదులు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ట్రాక్టర్ అతివేగంతో ఢీకొట్టడంతోనే మృతి చెందాడని కారణమైన వారిని వెంటనే రప్పించి శిక్షించాలని వారి కుటుంబీకులకు సరైన న్యాయం చేయాలని బంధువులు రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న సిఐ నాగేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని బంధువులు, కుటుంబీకులతో మాట్లాడి ఆందోళన విరమింపచేశారు. మృతి చెందిన మల్లయ్యకు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మండల కేంద్రంలో ఇసుక రవాణా నిర్వహిస్తున్న ట్రాక్టర్లు అతివేగంతో ప్రయాణిస్తున్నాయని అధికారులు స్పందించి ఈలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యల సాధన కోసం నేడు ధర్నా



**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై నేడు హైదరాబాద్‌లో టియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహిస్తున్నట్లు జిల్లా శాఖ ఉపాధ్యక్షులు ఏళ్ళ బయన్న, జిల్లా కార్యదర్శి పెద్ది నరేందర్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పాలకుల మాదిరిగానే నేటి పాలకులు కూడా జర్నలిస్టు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని, అనాదిగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సమస్యలు పరిష్కారమయ్యే పరిస్థితులు లేక నేడు ధర్నా కార్యక్రమాలకు పూనుకున్నామని అన్నారు. వారి సంక్షేమాన్ని పూర్తిగా ప్రభుత్వం విస్మరించిందని ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడియేషన్లు, ప్రత్యేక ప్రమాద భీమా సౌకర్యం వంటి సౌకర్యాలు కల్పిస్తామన్న ప్రభుత్వం వాటిని మరిచిపోయిందని విమర్శించారు. జర్నలిస్టులు చేపట్టే ధర్నాతో ప్రభుత్వం కళ్ళు తెరవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మెండె వెంకన్న, పోకల కరుణాకర్, నాయకులు కూనూరు మధు, లింగస్వామి, జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న, మెహార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమత్ వ్రతం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మార్గశిర శుద్ధ త్రయోదశిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ రోడ్డులో గల శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా హనుమత్ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజామున మూడు గంటలకు శ్రీహనుమాన్ చాలీసా ప్రచార భక్త బృందం, హనుమదీక్ష బృందంతో 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. గీతా జయంతి వారోత్సవాల సందర్భంగా దేవాలయ ధార్మికల సంస్థల ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం చేశారు. ఆంజనేయస్వామికి తమలపాకులతో సహస్రనామార్చన, వెండి తమలపాకులతో అష్టోత్తర శతనామార్చన పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొత్త ఆంజనేయులు, కార్యనిర్వహణాధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకులు దరూరి రామానుజ చార్యులు, దరూరి శ్రీధర్ ఆచార్యులు, మాజీ కౌన్సిలర్ రమేష్, నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, కక్కిరేణి నాగయ్య, ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

## బిసిలు సర్పంచ్‌లుగా పోటీ చేసి సత్తా చాటాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జనరల్ స్థానాల్లో బీసీలు సర్పంచ్‌లుగా పోటీ చేసి గెలిచి బీసీల సత్తా చాటాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ గ్రామాల్లో జనరల్ స్థానం అంటే అది కేవలం అగ్రకులాలకు రిజర్వేషన్ చేసినట్లుగా ఫీలవుతున్నారని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జనరల్ స్థానం అంటే అది అగ్రకులాలకు పేటెంట్ అయినట్లు మాట్లాడుతున్నారని, ఆయా పార్టీలు కూడా జనరల్ స్థానాల్లో అగ్రకులాలకు చెందిన వ్యక్తులనే బలపరుస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఉన్న బీసీలందరు కలిసికట్టుగా ఒక జట్టుగా ఏర్పడి జనరల్ స్థానాల్లో బీసీలు అగ్రకులానికి చెందిన వారు నిలబడితే పార్టీలను పక్కన పెట్టి బీసీలనే గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గూడూరు భాస్కర్, బండిగారి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** గ్రామాలలో నూతనంగా గెలిచే సర్పంచ్‌లు తమ గ్రామాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసేలా ఎజెండాను తయారు చేసుకోవాలని గ్రామీణ గ్రంథాలయోద్యమకారులు, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల వెంకటేశం ఒక ప్రకటనలో సర్పంచ్ అభ్యర్థులకు సూచించారు. ఓటర్లను మద్యం మత్తులో ముంచకుండా గ్రామస్థులకు కావల్సిన సదుపాయాలపైన తమ ఎజెండాలను తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని అన్నారు. గ్రామాలలో అనేక సమస్యలున్నాయని వాటి పరిష్కారం కోసం వారు తీసుకుని చర్యలపైన ఓటర్లకు వివరించాలన్నారు. యువత చెడు మార్గం పట్టకుండా, స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ కల్పన, కోతుల బెడద, కాలుష్య నియంత్రణ తదితర అంశాలపై వారు దృష్టి పెట్టాలన్నారు. కాబోయే సర్పంచ్‌లు గ్రంథాలయాల ఏర్పాటుకు ముందుకు వస్తే తమ సంస్థ చేయూత నందిస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కర్ల రాజేష్ కస్టడిలో మృతికి కారణమైన వారిని శిక్షించాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ మృతికి కారణమైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారి మీద హత్యయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ, ఎంఎస్‌పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎ 1 కేసు లేకుండానే అరెస్టు వారెంట్ లేకుండా నాలుగు రోజుల పాటు కర్ల రాజేష్‌ని అక్రమంగా అదుపులో తీసుకుని పోలీస్‌స్టేషన్‌లో చిత్రహింసలు గురి చేసి అతని మరణానికి కారకులైన చిలుకూరు ఎస్ఐ, కోదాడ రూరల్ సిఐ లను తక్షణమే విధుల నుండి తొలగించి, విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దూరే వినోద్, కడప వీరస్వామి, పిట్ల వెంకటేష్, మాచర్ల నాగరాజు, పవన్, ఆదాం, బచ్చలకూరి రాంబాబు, మచ్చ వేణు, శంకర్‌దాదా, రాజశేఖర్, వీరబాబు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దండి

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు మున్సిపాలిటి అధికారులను కోరారు. డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ అధికారులకు వారు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ కాలుష్యం గురించి వివరిస్తూ నిషేధిత ప్లాస్టిక్ మానవ జాతికి అనారోగ్యకారిగా మారిందన్నారు. రోగాలకు ప్రతిబింబకాలుగా మారుతున్న ప్లాస్టిక్‌ను సమాజం నుండి తరిమివేయాలన్నారు. మార్కెట్‌లో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్ చలామణిలో ఉందని దానిని కట్టడి చేయాలని ఆయన కోరారు. మానవాళికే కాకుండా పశుపక్షాదులకు కూడా ఇది హానిని చేస్తున్నాయన్నారు. ఇలాంటి ప్లాస్టిక్‌ను నియంత్రించాల్సిన అవసరముందని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా చిట్యాలను తీర్చిదిద్దాలని నరేందర్ సూచించారు. ఆయన వెంట పాఠశాల సిబ్బంది నమ్ముల ఆనందకుమార్, కె లింగస్వామి, విద్యార్థులున్నారు.





## గ్రామ అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/వేములపల్లి** : మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం మూడవ రోజు వామపక్షాలు కాంగ్రెస్ పొత్తుతో బలపరిచిన లక్ష్మీదేవిగూడెం అభ్యర్థి ఎలికేటి భరత్,8 మంది వార్డు మెంబర్ల తో కలిసి మంగళవారం ఆమనగల్లు గ్రామపంచాయతీ కార్యాలయం లో నామినేషన్ శాఖలు చేశారు ఈ సందర్భంగా లక్ష్మీదేవి గూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఎలికేటి భరత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## భారీగా నామినేషన్‌లు



**ప్రజాపక్షం/మాడుగులపల్లి** : మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఊర ప్రసన్న రాబర్ట్ నామినేషన్ వేసే కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నారు.కార్యక్రమంలో పాలుట్ల బాబయ్య, అల్లుబెల్లి గోవింద రెడ్డి,గుదే సత్యనారాయణ శర్మ,నూకపంగ సోమయ్య,పుట్ట పద్మ,తీరంశెట్టి కోటేశ్వర రావు, నకరికంటే శ్రీను, రామస్వామి,షేక్ మస్తాన్, షబ్బీర్,యుగేందర్ తదితరులు ఉన్నారు

## గ్రామాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ బలపరిచిన వీరమళ్ల అంజయ్య అన్నారు. మంగళవారం ఆయన అధికారులకు నామినేషన్ పత్రాలు అందించి మాట్లాడారు. గ్రామంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, ప్రభుత్వం నుంచి నిధులు తెప్పించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానన్నారు. గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతంగా నిలుపుతునానని అన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ దేవాదాయ చైర్మన్, యూత్ కాంగ్రెస్ సినియర్ నాయకులు వల్లలా పాపయ్య, వట్టిపల్లి పరుశరాములు కాంగ్రెస్‌ని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనది



**ప్రజాపక్షం/అర్వపల్లి** : ప్రస్తుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించడంలో అధికారులది పిఓల పాత్ర కీలకమని మండల ఎంపిడిఓ ఝాన్సీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ రైతువేదికలో పిఓ, ఓపిఓలకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లు ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ తదితర విషయాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిబద్ధత, క్రమశిక్షణతో పని చేస్తారని అందుకే ఎన్నికల నిర్వహణలో ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం, సీల్ వేసే విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సామాగ్రిని పలుమార్లు సరిచూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడిపిలో 50 కుటుంబాలు చేరిక వార్తను ఖండించిన బిఆర్ఎస్



**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో టిడిపి, బిఆర్ఎస్ కలిసి ఎన్నికల బరిలో ఉన్నట్లు పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు దినపత్రికల్లో టిడిపిలో 50 కుటుంబాలు చేరిక అని వచ్చిన వార్తను ఖండించారు. టిడిపి, బిఆర్ఎస్ పార్టీలు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయుటకు ఇరు వర్గాలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా చౌడం వెంకట్రామయ్య బిఆర్ఎస్ నుండి టిడిపి కండువా కప్పుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 7 వార్డులలో బిఆర్ఎస్ వారు, ఐదు వార్డులలో టిడిపి వారు పోటీ చేస్తారన్నారు. ఉపసర్పంచ్, ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చే విధంగా టిడిపి నాయకుల సమక్షంలో మాట్లాడినట్లు వివరించారు. ఏ ఒక్క కుటుంబం కూడా బిఆర్ఎస్ ను వీడి టిడిపి పార్టీలో చేరలేదని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం, మండల న్యాయసేవా అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.జగదీష్ సమక్షంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ కళాశాలలో లీగల్ ఎయిడ్ క్లీనిక్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అవగాహన విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యమని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లీనిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకొచ్చి, సమస్యలు పరిష్కారం పొందాలని సూచించారు. అధ్యాపక బృందం నర్సింహారావు, వెంకట్‌రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామంలో డివిస్ లాబరేటరీ లిమిటెడ్ వారు జడ్పీహైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం నిర్వహించి సుమారు 350 మంది విద్యార్థులకు డాక్టర్ జయంత్‌కుమార్, డాక్టర్ శివ వైద్య పరీక్షలు చేసి విద్యార్థులకు ఉచితంగా మందులను, కళ్లజోళ్లను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని శీతాకాలంలో ఎలాంటి సర్ది జ్వరాలు రాకుండా చూసుకోవాలని అన్నారు. దివిస్ వారు ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన మందులు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివిస్ ప్రతినిధులు సాయికృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సర్వోత్తమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అభ్యర్థులు



**ప్రజాపక్షం/తుంగతుర్తి** : నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంటం సునీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు, నాయకులను కోరారు.

## మద్యం సీసాలు పంట పొలాల్లో వేయొద్దు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : మద్యం తాగి ఖాళీ సీసాలు కాలువలు, పంట పొలాల్లో వేయడం వల్ల పొలం పనులు, మందు వేసే సమయాల్లో వెళ్తున్న రైతన్నలకు, కూలీలకు గాయాలు అవుతున్నాయని దీనిపై చాలా వినతులు వస్తున్నట్లు జిల్లా ఎస్‌పి కె నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ మద్యం సేవిస్తూ కల్వర్టులు, పంట పొలాల్లో ఖాళీ మద్యం సీసాలు పడవేయడం మంచి పౌరుల లక్షణం కాదన్నారు. కొన్ని సందర్భాల్లో పాఠశాలల్లో కూడా ఖాళీ మద్యం సీసాలు వేస్తున్న సంఘటనలు పోలీసు దృష్టికి వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. పంట పొలాల్లో గాజు సీసాలు వేయవద్దన్నారు. బహిరంగంగా మద్యం తాగేవారి వల్ల వచ్చిపోయే మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బహిరంగంగా మద్యం తాగడం నేరం, బహిరంగ మద్యం తాగే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. నిర్మానుష ప్రాంతాలు, క్రీడా మైదానాలు, ఖాళీ ఇంటి స్థలాలు, కాలువ గట్ల వద్ద పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## నామినేషన్ కేంద్రాల ఏర్పాటు

**ప్రజాపక్షం/చింతలపాలెం** : 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు 2025కు సంబంధించి చింతలపాలెం మండలంలో 3వ దశ అనగా 03.12.2025 నుండి 05.12.2025 వరకు మండలంలోని మొత్తం 16 గ్రామ పంచాయితీల సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్ పత్రములు సమర్పించుటకు గాను క్లస్టర్ వారిగా నాలుగు నామినేషన్ కేంద్రములను అధికారులు ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివి రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి క్లస్టర్ చింతలపాలెం గ్రామ పంచాయితీ ఆఫీస్ బిల్డింగ్ నందు చింతలపాలెం, ఎర్రగుంట తండ, కొత్తగూడెం, గుడిమల్కాపురం గ్రామాల ప్రజలు నామినేషన్ వేయాలన్నారు. రెండవ క్లస్టర్ దొండపాడు గ్రామ పంచాయితీ ఆఫీస్ బిల్డింగ్ నందు దొండపాడు, గాంధీనగర్‌తండ, వజినేపల్లి, పులిచింత ప్రాజెక్ట్ కాలనీ గ్రామాల ప్రజలు నామినేషన్ సమర్పించాలన్నారు. మూడవ క్లస్టర్ తమ్మవరం గ్రామ పంచాయితీ ఆఫీస్ బిల్డింగ్ నందు తమ్మవరం, పీక్లానాయక్‌తండ, అడ్లూరు, శోభనాద్రిగూడెం గ్రామాల ప్రజలు నామినేషన్ వేయాలన్నారు. నాల్గవ క్లస్టర్ చింతిర్యాల గ్రామ పంచాయితీ ఆఫీస్ బిల్డింగ్ నందు చింతిర్యాల, కిష్టాపురం, నక్కగూడెం, రేబల్లె గ్రామాల ప్రజలు నామినేషన్ వేసుకోవచ్చని వివరించారు.

## సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/చింతలపాలెం** : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చింతలపాలెం ఎస్ఐ ఎన్ సందీప్ రెడ్డి తెలిపారు. ఎవరైనా వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గాన్ని మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా, ద్వేషపూరితంగా, వర్గవైషమ్యాలకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సప్ గ్రూప్‌లలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే ఆ గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడేందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## ఎలక్షన్ మెటీరియల్ పంపిణీ

**ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్ళచెరువు)** : మేళ్ళచెరువు మండల పరిషత్ కార్యాలయం నందు ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలకు, పంచాయితీ కార్యదర్శులకు 2వ సాధారణ ఎలక్షన్‌కు సంబంధించిన ట్రైనింగ్ తోపాటు ఎలక్షన్ మెటిరియల్ పంపిణీ చేశారు. తేది.03.12.2025 నుండి 05.12.2025 వరకు (4) క్లస్టర్‌లలో నామినేషన్‌లు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఖాజా అజ్గర్ అలీ, మండల తహశీల్దార్ ఎన్ రాజేందర్ రెడ్డి, స్టేషన్ హౌస్ అధికారి పరమేష్, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.





## 18వ మహా పడిపూజ

ప్రజాపక్షం/నార్కట్ పల్లి : మండల కేంద్రంలోని హరి హరిపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నానంచర్ల బాలరాజు గురు స్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ గురుస్వామి బెల్లి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



ప్రజాపక్షం/డిండి; అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ సిహెచ్. బాలకృష్ణ మంగళవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే డిండి పోలీస్ స్టేషన్ పరిధిలోని టి. గౌరారం గ్రామ శివారులో హైవేపై పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ టిజి 31టి0116 అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా పట్టుకొని చందంపేట మండలం, పోలేపల్లి మానావత్‌తండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

## ఆధ్యాత్మికను అలవర్చుకోవాలి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని శ్రీసీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయ పురోహితులు దేరం జయప్రకాష్ శర్మ అన్నారు. మండల కేంద్రానికి చెందిన చందంపేట విద్యుత్ శాఖ ఏఈ పెద్దిశెట్టి వసంత్‌కుమార్ సింధు దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ, శివ దీక్ష తీసుకున్న స్వాములకు మంగళవారం మధ్యాహ్నం దేవాలయంలో అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆ పుణ్య దంపతులను స్వాములు సన్మానించి, ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వసంత్‌కుమార్ తల్లిదండ్రులు పెద్దిశెట్టి కృష్ణయ్య అంజమ్మ దంపతులు, ఆంజనేయస్వాములు కొండల్, శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, అశోక్ తదతరులు పాల్గొన్నారు.

## పిఒలకి ట్రైనింగ్

ప్రజాపక్షం/నూతనకల్ : ఈనెల 11 జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల నేపధ్యంలో పిఒలకు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ట్రైనర్ ఆఫ్ ట్రైనర్స్‌తో ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సునీత, తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ట్రైనర్స్ ఉప్పు నాగయ్య, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పాలన కోరుకుంటూ బిఆర్ఎస్‌లోకి వలసలు





ప్రజాపక్షం/దేవరకొండ; కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు సాగుతున్నాయి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేరడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రవీంద్రకుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మైనం వెంకటయ్య, కూర ఇద్దయ్య, కూర ఎల్లయ్య,కుక్కల మల్లయ్య, కూరచిన యాదయ్య, లింగయ్య, అంజి, రత్నాలు, వెంకటయ్య, మల్లయ్య ఉన్నారు. ఈకార్యక్రమంలో బాలు, గోవింద్, అంజయ్య, హనుమంతు, లాలు పాల్గొన్నారు.

**హనుమాన్ ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్**

గిరిజానగర్ తండాలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ మహా ఇరుముడి కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజా నగర్ తండా స్వాముల ఇరుముడి, బోగ్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా గురుస్వామి నేనావత్ నాగార్జున నాయక్ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో స్వాములు శ్రీను, జబ్బర్‌లాల్, వినోద్‌కుమార్, సురేందర్, తిరుపతి, పాండు, నగేష్, కళ్యాణ్, రమేష్, మోత్య, శక్య, నిరంజన్, శ్రీను, సర్పంచ్, జగన్, మోతిరాం, జైపాల్, రమేష్, శివ, శంకర్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన సంఘటితశక్తి.. పట్టణానికి దూరంగా వైన్సులు



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : గత కొన్ని నెలలుగా పోచంపల్లి పట్టణం మండలంలోని అన్ని కుల, యువజన మహిళ, సామాజిక సంఘాల వివిధ కాలనీవాసులు, పోరాటం ఫలితంగా ఎమ్మెల్యే ఎంపీల చొరవతో ఎట్టకేలకు పోచంపల్లి పట్టణంలోని వైన్స్ దుకాణాలు పట్టణానికి దూరంగా తరలింపుతో పట్టణంలోని అన్ని రకాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఉద్యమ నాయకులు మంగళవారం పట్టణ కేంద్రంలో ర్యాలీ తీసి హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి మద్యం దుకాణాలు షిఫ్టింగ్‌కు పూర్తిగా సహకరించి ప్రజల వైపు నిలిచిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల ఫ్లెక్సీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అన్ని కుల సంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు వివిధ సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షులు సీత శ్రీరాములు, నేతాజీ యువజన సంఘం గౌరవాధ్యక్షులు సార బాలయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బిక్షపతి, వివిధ కుల సంఘాల నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకారం



ప్రజాపక్షం/హాలియా: గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజల సహకరించాలని హాలియా సిఐ సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మదారి గూడెం, హజారి గూడెం గ్రామాలలో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. బెదిరింపులు, గుంపు గొడవలు, డబ్బు,మద్యం ప్రలోభాలకు ఓటర్లను గురి చేయవద్దన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం వంటి చట్ట విరుద్ధ చర్యలు ఎవరు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాల్లో శాంతి భద్రత కాపాడటం కోసం పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను సూచించారు.

## తక్షణ చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ ప్రొఫెసర్‌గా బోధనా బాధ్యతలు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ బిటెక్ విద్యార్థుల నుంచి టాస్క్ పేరుతో మూడు లక్షల డబ్బులు వసూలు చేశారని వచ్చిన విద్యార్థుల ఆరోపణల నేపథ్యంలో, బీటెక్ కాలేజ్ ప్రధాన గేటు వద్ద అఖిలపక్ష విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్‌వి, బీసీసంఘం, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులపై అన్యాయంగా ఆర్థిక భారం మోపే చర్యలను తీవ్రంగా ఖండించారు.ఈ అంశంపై విశ్వవిద్యాలయం పూర్తి స్థాయి విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని విధుల్లో నుంచి తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.అఖిలపక్ష విద్యార్థి సంఘాలు విద్యార్థుల హక్కుల పరిరక్షణే తమ లక్ష్యమని, విచారణ పూర్తయ్యే వరకు తమ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు వాడపల్లి నవీన్, బీసీ సంఘం నాయకులు కర్నాకర్, ఎస్ఎఫ్ఐ రవి, స్వేరో స్టూడెంట్ యూనియన్ సురేష్, పిడిఎస్‌యు నాయకులు హర్ష తో పాటు వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సిపిఐ కౌన్సిల్ సమావేశం

ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్ళచెరువు) : మేళ్ళచెరువు మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ కౌన్సిల్ సమావేశం సిపిఐ మండల పార్టీ అధ్యక్షుడు భద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల గురించి చర్చించి 2 గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించి సిపిఐ అభ్యర్థులు పోటీ చేయాలని కౌన్సిల్ నిర్ణయించింది. బిసి మహిళ ఉన్న 4వ వార్డులో ఉప్పతల కోటమ్మని పార్టీ తరపున నామినేషన్ వేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాపిరెడ్డి, యలమంద పాల్గొన్నారు.

## నూతన వెలుగులకు ముస్తాబవుతున్న నార్కెట్‌పల్లి



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి అకారణాలవల్ల ఆగిపోయిన విస్తరణ పనులతో విసికెత్తిన పట్టణ ప్రజలకు వీధి దీపాలతో ఎట్టకేలకు మోక్షం కలగనుంది. విస్తరణలో భాగంగా రోడ్డు మధ్యలో బటర్ఫ్లై లైట్లు ఏర్పాటు చేస్తూ, ప్రధాన కూడలిలో ఫడ్లైట్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరా పనులు జరుగుచున్నవి. దీనితో పట్టణంలో వీధి దీపాలతో నూతన కాంతులను పట్టణ ప్రజలు చూడనున్నారు. అంతేకాకుండా పట్టణంలో ఎల్ఈడి లైట్ల అందంలో నార్కెట్ పల్లి అందంగా కొత్త రూపం దాల్చనుంది. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రెండేళ్లు గడిచిన నేటికైనా వీధి దీపాల ఏర్పాటుకు సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## రైతులకు ఉచిత సేవలు



ప్రజాపక్షం/ రామన్నపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అగ్రి క్లీనిక్ (వ్యవసాయ న్యాయ సహాయ సలహా కేంద్రం) రైతులకు ఉచిత సేవలు అందిస్తున్నారు. ఈ క్లీనిక్‌లో లీగల్ సర్వీసెస్ నుంచి కానుగంటి శ్రీశైలం హాజరై మాట్లాడుతూ ఇక్కడ రైతులకు కావాల్సిన భూచట్టాలు, వయోవృద్ధుల సంక్షేమం, వ్యవసాయ అనుబంధ న్యాయ సలహాలు అందించడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే మంగళ, శుక్రవారాల్లో ఇక్కడ క్లినిక్‌లో అందుబాటులో ఉండనున్నట్లు, రైతు హాజరవడానికి అవకాశం ఉందన్నారు.

## ఎలక్షన్ మెటీరియల్ పంపిణీ

ప్రజాపక్షం/చింతలపాలెం : మండల పరిషత్ కార్యాలయం చింతలపాలెం నందు ఆర్ఓలు, ఏఆర్ఓలకు 2వ సాధారణ ఎలక్షన్‌కు సంబంధించిన మెటీరియల్ మంగళవారం పంపిణీ చేశారు. తేది.03.12.2025 నుండి 05.12.2025 వరకు (4) క్లస్టర్‌లలో సర్పంచ్, వార్డు మెంబర్లకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వై శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివి రామచందర్ రావు, మండల తహశీల్దార్ టి సురేందర్ రెడ్డి, మండల పంచాయితీ అధికారి యన్ భూపాల్‌రెడ్డి, స్టేషన్ హౌజ్ అధికారి ఎన్ సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.





## బిఆర్ఎస్‌లోకి చేరికలు

ప్రజాపక్షం/నార్కట్ పల్లి :మండలంలోని ఎం. ఎడవెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి దామోదర్ రెడ్డి తో పాటు యాభై మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఆయన వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## ముమ్మరంగా నామినేషన్లు

ప్రజాపక్షం/దేవరకొండ; మూడవ విడతలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని దేవరకొండ, చింతపల్లి, కొండమల్లేపల్లి, పెద్ద అడిశర్లపల్లి, గుడిపల్లి, నేరేడుగొమ్ము, చందంపేట, గుండ్లపల్లి మండలాల్లో బుధవారం నుండి నామినేషన్ల ప్రక్రియ ఏర్పాట్లు అధికారులు ముమ్మరం చేశారు. 3 నుండి 5వ తేదీ వరకు సాగే నామినేషన్ల ప్రక్రియకు గ్రామాల్లో నేతలు వివిధ పార్టీ అభ్యర్థులు సన్నద్ధమయ్యారు. నామినేషన్‌కు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పోలీసుల కవాతు



ప్రజాపక్షం/మర్రిగూడ : గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి సీఐ దూది రాజు ఆధ్వర్యంలో మర్రిగూడలో మంగళవారం పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజలు ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరుపుకోవాలని అధికారులకు పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. మర్రిగూడ ఎస్ఐ ఎం కృష్ణారెడ్డి, సర్కిల్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిలోకి జాల సైదులు



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్పంచ్ అభ్యర్థి జాల మంజుల సైదులు,ఏనుగుల దోరి సర్పంచ్ అభ్యర్థి బండారు రాధికా రవిందర్ ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు మంగళవారం హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు యన్ రామచందర్ రావ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

## భగవద్గీత పారాయణం

ప్రజాపక్షం/కోదాడ పట్టణ పరిధి కాశీనాథం కల్యాణ మడపంలో మంగళవారం గీత జయంతిని పురస్కరించుకుని గీతామృత టీం అధ్వర్యంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా 800 మంది మహిళలు ఏకకాలంలో గీతలోని 18 అధ్యయనాలు పారాయణం చేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన మేళ్లచేర్వు కోటేశ్వరరావు, చంద్రకళ దంపతులను మహిళలు అభినందించారు. ఈ కార్యక్మంలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

## శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిశువుకు ప్రథమ చికిత్స



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : శిశువు జన్మించగానే ఏడవక పోవడంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిశువుకు భువనగిరి 108 సిబ్బంది ప్రథమ చికిత్సను అందించి బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్లో మంగళవారం చేర్పించారు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఏరియా హాస్పిటల్‌లో ఓ శిశువు జన్మించగానే ఏడవక పోవడంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిశువును పరిశీలించిన వైద్యులు బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌కు తరలించాల్సిందిగా సూచించారు. అక్కడ నుండి హాస్పిటలకు తరలిస్తున్నప్పుడు 108 సిబ్బంది ఆ యొక్క శిశువుకు బ్యాగ్ మాస్క్ ద్వారా కృత్రిమ శ్వాస అందిస్తూ ట్రాన్స్ పోర్ట్ ఇంకుబెటర్ ప్రథమ చికిత్స ఇచ్చి బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. శిశువు యొక్క ఆరోగ్యం బాగానే ఉందని 108 సిబ్బంది తెలిపారు.

గతంలో కూడా సేవలు......

ఇదే విధంగా అనేక సమస్యల కారణాలతో నవజాత శిశువులు ఏదో ఒక లోపంతో పుట్టడం, పుట్టగానే సరైన శ్వాస తీసుకోకపోతే ఉమ్మనీరు త్రాగడము ఇటువంటి ఎన్నో సందర్భాలలో నీయనేటల్ అంబులెన్స్ సేవలను అందించారు. భువనగిరి జిల్లా ఆస్పత్రి నుండి హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్‌లకు తరలించే సమయాలలో నేనిటల్ అంబులెన్స్ సేవలు పాత్ర కీలకం నవజాత శిశువులకు ప్రథమ చికిత్సను అందించడంలో 108 సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారు. సరైన సమయంలో శిశువులకు బ్యాగ్ మాస్క్ వెంటిలేటర్ ద్వారా కృత్రిమ శ్వాసను అందించడం వలన ఎంతో మంది శిశువుల యొక్క ప్రాణాలను కాపాడుతున్నందుకు పలువురు 108 సిబ్బందిని అభినందిస్తున్నారు.

## మొగిలిపాక బిఆర్ఎస్ అభ్యర్థి బుచ్చయ్య యాదవ్



ప్రజాపక్షం/వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జడిగె బుచ్చయ్య యాదవ్‌ను బిఆర్ఎస్ పార్టీ తరపున మంగళవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మాజీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు సహకారంతో జడిగే బుచ్చయ్య యాదవ్‌ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించి మొగిలిపాక గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ముద్దసాని కిరణ్ రెడ్డి గ్రామ ప్రజలను కోరారు. మొగిలిపాక గ్రామ సర్పంచిగా నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని జడిగె బుచ్చయ్య యాదవ్ గ్రామ ప్రజలను కోరారు.


## వెల్వర్తి గ్రామ కాంగ్రెస్ అభ్యర్థిగా అనిత నర్సింగ్ యాదవ్ నామినేషన్



ప్రజాపక్షం/వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చెముడాల అనిత నర్సింగ్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ తరపున మంగళవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజలు నాయకులు మహిళలు చెముడాల అనిత నర్సింగ్ యాదవ్‌ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించి వెల్వర్తి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వెల్వర్తి గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి, మాజీ ఎంపిటిసి ఎడవెల్లి సత్తమ్మ యాదగిరి, బత్తెపు అంజయ్య, కల్మూరి చంద్రయ్య, ఉక్కుర్తి చంద్రయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా జెర్రిపోతుల భరత్ గౌడ్

ప్రజాపక్షం/నార్కట్ పల్లి : నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జెర్రిపోతుల భరత్ ని అధికారి కంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని,వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జెరిపోతుల భరత్ నార్కట్పల్లి పట్టణంలో గల 14వ వార్డు( చౌటబాయి)లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య,నాయకులు పాల్గొన్నారు.



## నేడు టిఆర్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ (సూర్యాపేట రూరల్) : టిఆర్‌పి సూర్యాపేట ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహించనున్నట్లు టిఆర్‌పి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి వట్టె జానయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బడుగు బలహీన వర్గాల సముద్ధరణ కోసం, బిసిలకు రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా బలహీన వర్గాల ఐక్యతను సాధించే నాయకుడు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించనున్నట్లు వివరించారు. రాజకీయాలను అవగాహన చేసుకునేందుకు, రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు జరగాలంటే ఏం చేయాలో ఎలా చేయాలో నిర్దేశించనున్న ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా సామాజిక ఉద్యమ నేతలు, వివిధ కుల సంఘాల నేతలు, సామాజిక మార్పు కోరుకునే వారు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉట్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా కొనకంచి శేఖర్ రావు



ప్రజాపక్షం/మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసిన కొనకంచి శేఖర్ రావు అన్నారు. నామినేషన్ అనంతరం మంగళవారం ఆయన బిజెపి, టిడిపి, సిపిఎం మద్దతుతో నామినేషన్ వేశారు. మాట్లాడారు గ్రామ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు ప్రాధాన్యత క్రమంగా అభివృద్ధి పనులు చేస్తూ ప్రభుత్వ పథకాన్ని ప్రతి ఇంటికి దరిచేరుస్తా గ్రామంలో రోడ్లు వీధిలైట్లు దేవాలయాల అభివృద్ధి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు,పట్టణంలో నివసిస్తున్న తరహాలో గ్రామాన్ని అభివృద్ధిని చేసి చూపిస్తా యువతకు ఉపాధి మహిళలకు భరోసా రైతన్నలకు అండగాకూలీలకు వెన్నుగ ఉంటాను గ్రామ పెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాలు అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు తనకు ఓటు వేసి తన వెంట నడవాలని అండగా ఉండాలని కోరారు,

## భారీ ర్యాలీతో నామినేషన్



ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్: మండల పరిధిలోని రంగుండ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆంగోత్ సర్దార్ నాయక్ జన సమూహంతో ర్యాలీ తీసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంబోత్ బాలు నాయక్, ఆలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంగోత్ పాండు నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, తిరుమలనాథ దేవస్థానం మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, బాబురావు నాయక్, శీను నాయక్ ,శంకర్ నాయక్ ,మహేష్ ,భాష,సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నిదానంలో అన్నదానం



ప్రజాపక్షం/కోదాడ :పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిదానంలో న్యాయవాది గాలి శ్రీనివాస్ నాయుడు తన సోదరుడు గాలి రమేష్‌నాయుడు జ్ఞాపకార్థం మంగళవారం మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురుస్వాములు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలు మాలధారులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ పుల్లయ్య, సీతారాంసింగ్, నాగరాజు, రామారావు, వెంకటేశ్వర్లు, కందిబండ మోహన్, ఉపేందర్, శ్రీనివాస్, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



-బిసిలకు ఖమ్మం జిల్లాలో కేవలం 9% రిజర్వేషన్లు
-ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యం
-ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ప్రజాపక్షం/వైరా: వైరా మండలం కెజి సిరిపురం నందు కామినేని శ్రీనివాసరావు నివాసంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జరుగుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుస్తుందనుకున్న బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ మార్పించడం దౌర్భాగ్యమన్నారు. ఎన్నికల్లో విజయవం కోసం అధికార పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావడం, నామినేషన్లు విత్‌డ్రా చేయాలని బెదిరించడం వంటివి గతంలో ఎన్నడూ జరగలేదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కామారెడ్డిలో 42% బిసి రిజర్వేషన్లు ఇస్తామని డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లాలో కేవలం 9% రిజర్వేషన్లు మాత్రమే ఇచ్చి బిసిలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈ జిల్లాలో అత్యధిక బిసి జనాభా ఉన్న రఘునాథపాలెం(వ్యవసాయ శాఖమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం), తిరుమలాయపాలెం(రెవిన్యూ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం) వంటి మండలాల్లో బిసిలకు జీరో రిజర్వేషన్లు ఇచ్చారు. ఇది బిసిలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది అని అన్నారు. దమ్ముంటే 42% బిసి అభ్యర్థులకు టికెట్లు కేటాయించి శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రులను డిమాండ్ చేశారు. తాజాగా నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో గిరిన రైతు వీరన్న ఆత్మహత్య చేసుకోవడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ దీనిని ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు. ప్రభుత్వ వైఫల్యం రుణమాఫీ, కౌలు రైతులకు భరోసా లేకపోవడం వంటి కారణాలు వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి జిల్లా మంత్రులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పత్తికి కనీస మద్దతు ధర ఎంఎస్‌పి లేక రైతులు రూ.6వేలు కూడా కొనడం లేదని, మార్కెట్లపై మంత్రులకు నియంత్రణ లేకపోవడం దారుణమన్నారు. రుణమాఫీ, తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి వంటి హామీలపై కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేశారని, ముఖ్యమంత్రి తన సొంత గ్రామంలో రుణమాఫీ నిరూపించలేక సవాళ్లను స్వీకరించలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. కెసిఆర్ పాలనలో కేంద్రం నుంచి 20 అవార్డులు వస్తే, 16–17 అవార్డులు తెలంగాణ గ్రామాలకు వచ్చేవని గుర్తు చేశారు కాని ఈ ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం కుంటుపడి మురికి కాల్వల్లో చెత్త పేరుకుపోయి వైకుంఠదామాలు పిచ్చి మొక్కలతో నిండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ కొట్టలేని పరిస్థితి ఏర్పడిందని, ఇది అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నైజాన్ని, మోసాలను ప్రజలందరూ అర్థం చేసుకొని, బిసిలను, రైతులను, మహిళలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన మీడియా ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వర రావు, టిఆర్ఎస్ పట్టణ నాయకులు రవి, మాదినేని ప్రసాద్, దొంతిబోయిన వెంకటేశ్వర్లు, కామినేని శ్రీనివాసరావు, సిరిపురం టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి శెట్టిపల్లి శ్రీనివాసరావు, అయినాల కనకరత్నం, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జిపివోల సమస్యల పరిష్కారమే లక్ష్యం




-జిపివోల సంఘం జిల్లా అధ్యక్షులుగా నాగేంద్రబాబు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జిపివోల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ ఏర్పాటు చేయడం జరిగిందని టిజిటిపి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తూమాటి శ్రీనివాసరావు లు తెలిపారు. జిపివో (గ్రామ పాలన అధికారి) సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా చీమల నాగేంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో టిజిటిపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్, టిజిటిపి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తూమాటి శ్రీనివాసరావు, టిజిఆర్ఎస్ఏ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీ ఆధ్వర్యంలో జిపివోల సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసి ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి, కో కన్వీనర్ కె. రామకృష్ణ, తెలంగాణ గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు సూచనల మేరకు జిల్లా కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రామ పాలన అధికారులు ప్రజా ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో కృషి చేసేందుకు ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జిపివో సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్రబాబు, మహిళా విభాగం అధ్యక్షులుగా పడిగ హైమావతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా షేక్ జానిమియా, జిల్లా కార్యనిర్వహక అధ్యక్షునిగా మందేరుకుల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాల మురళీకృష్ణ, కోశాధికారిగా వజ్జా రామారావు, అసోసియేట్ అధ్యక్షులుగా చల్లా శ్రీనివాసరావు, ముక్కాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బానోత్ రాంచందర్‌రావు, టిఎంఎం కిషోర్, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, కోట నరేష్ లను ఎన్నుకున్నారు. మహిళా అధ్యక్షురాలిగా పడిగ హైమావతి, బానోత్ జమ్ము, ఉపాధ్యక్షురాలిగా అంకోలు శ్రీలక్ష్మి, తాటి ఇందిర, కుంజా రాధారుక్మిణి, శ్రీవాణి, బానోత్ స్వప్నలను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీకి సంబంధించి జిల్లా సహాయ కార్యదర్శులను, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రచార కార్యదర్శి, సంస్కృతిక కార్యదర్శి, ఈసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చీమల నాగేంద్రబాబు మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిపివోల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాచకొండ నాగలక్ష్మి , జిపివోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మూడో విడత ఎన్నికలు మూడో తేదీ నుండి 5వ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ 17వ తేదీన పోలింగ్ జరుగుతున్నందున ఎన్నికల అధికారులు, సహాయక ఎన్నికల అధికారులు మంగళవారం 40 రకాల ఎన్నికల మెటీరియల్‌ను సిద్ధం చేసుకుని పోలింగ్ కేంద్రాలకు చేరారు. 46 మంది ఎన్నికల అధికారులు, 10 కంప్యూటర్ ఆపరేటర్లు నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల మండల పరిశీలకులుగా వెల్పుల విజేత, సహాయ ఎన్నికల అధికారులు చంద్రశేఖర్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

# స్థానిక సమరంలో 'ఆమె' కీలకం..!



ప్రజాపక్షం/కల్లూరు: మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికలలో మూడో విడత 17 తేదీన జరగనున్న ఎన్నికల్లో ప్రతి వార్డులను గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలోనూ మహిళల చేతుల్లోనే గెలుపు కీలకం కానుంది. ఇప్పటికే వార్డులోనూ సర్పంచ్ ఎన్నికల్లోను అధికంగా మహిళా ఓటర్లు అధికంగా ఉండటంతో వారి చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో పోచవరం, తెలగవరం గ్రామపంచాయతీలలో తప్ప మిగతా గ్రామపంచాయతీలలో అధికంగా మహిళా ఓటర్లు ఉండటంతో వారు ఓట్లు కీలకమయ్యాయి. పురుషులు కన్నా స్త్రీ ఓటర్లు గెలుపులో కీలక పాత్ర ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, నమ్మకంతో ఓటర్ల జాబితాను పట్టుకొని ప్రత్యేకంగా జల్లెడబడుతూ వల వేస్తున్నారు. మండల పరిధిలోని బత్తులపల్లి, చంద్రుపట్ల, చెన్నూరు, చిన్న కోరుకొండి, ముచ్చవరం, ముగ్గు వెంకటాపురం, పెద్ద కోరుకొండి ,పేరు వంచ, యజ్ఞ నారాయణపురం, తాళ్లూరు వెంకటాపురం, ఎర్ర బోయినపల్లి తదితర గ్రామాలలో అధిక ఓటర్లు మహిళలు ఉండటంతో నాయకులు, కార్యకర్తలు చూపులు మహిళలపై మండలం లో మొత్తం 214 వార్డులలో 18,166 మహిళా ఓటర్లు ఉండగా పురుషులు 17,364 ఉన్నారు స్థానిక గ్రామపంచాయతీ పోరులో ఆమెదే కీలకం కావడంతో నాయకులు అభ్యర్థులు చూపులు మహిళల చేతుల్లోనే గెలుపుకి ఉందని మహిళా ఓటర్ల జాబితా పట్టుకొని ఇంటింటికి ఫోన్ నెంబర్లు తీసుకుని సమాచారాన్ని తెలుపుతున్నారు. మరికొందరు నేరుగా ఇంటింటికి వెళ్తున్నారు. అధిక శాతం మహిళలకు రిజర్వేషన్ కావడంతో సర్పంచులు వార్డులు కూడా వారిదే అధిక స్థానం కానుంది.

# మున్సిపాలిటీ కార్మికులు వేతనాల కోసం నిరవధిక సమ్మె నోటీస్




ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు కొరకు సమ్మె నోటీసులు మున్సిపాలిటీ కమిషనర్ కు మంగళవారం అందించారు. గత ఆరు నెలలుగా మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఆరు నెలలు పూర్తయిన కూడా వేతనాలు అందక పోవటంతో సమ్మె నోటీసును మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ నాగేశ్వరరావుకు కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ రూ. 79 లక్షలు ఉండగా ఒక్కొక్కరికి రూ. 87,000 రావాల్సి ఉంది కార్మికులు వేతనాలు రానందున అప్పుల పాలై కుటుంబాలు భారంగా మారాయని గతంలో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలకు, వినతి పత్రాలు ద్వారా తెలియపరచిన కూడా స్పందన లేకపోవడంతో మంగళవారం నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని, సుమారుగా 100 మంది కార్మికులు గత ఆరు నెలలుగా పస్తులు ఉంటూ కుటుంబం గడవక అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నారని, 18వ తేదీ నుండి విధులు పూర్తిగా బహిష్కరిస్తూ సమ్మెకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. గత్యంతరం లేక నిరవధిక సమ్మెలోకి వెళ్ళటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామాల దయాకర్ రావు, జిల్లా నాయకులు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊదల కృష్ణమూర్తి, కార్యదర్శి వజీర్మియా, ప్రకాష్, చింత పంటి శ్రీను, సుధాకర్, ప్రవీణ్ , నరసింహారావు యశోద ,సీతమ్మ, లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా స్టూడెంట్ స్కిల్ టెస్ట్ ఫర్ సోషల్ కాజ్ క్విజ్ పోటీ



ప్రజాపక్షం/వైరా: న్యూలిటిల్ ఫ్లవర్స్ స్కూల్‌లో స్టూడెంట్ స్కిల్ టెస్ట్ ఫర్ సోషల్ కాజ్ అనే శీర్షికతో పూర్ ఫౌండేషన్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష్ ఉడు నసీర్ షేక్, ఉపాధ్యక్షురాలు షాదాన్ నసీర్, ప్రధాన కార్యదర్శి సమీర్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భూమేష్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ భూమేష్ బహుమతులను అందజేశారు. ఈ క్విజ్ పోటీ ఒక సామాజిక సేవా ఉద్దేశ్యంతో నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు. గెలుపే ముఖ్యమని కాకుండా ప్రతి విద్యార్థి పాల్గొనడం ద్వారా సమాజంలో మార్పుకు బాట వేయడం ప్రధాన లక్ష్యమని అన్నారు. 2021 నుంచి నిరంతరంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న పూర్ ఫౌండేషన్ సేవా సొసైటీ ఈ కార్యక్రమం ద్వారా తన సేవా సంకల్పాన్ని మరోసారి చాటుకుంది. 1వ బహుమతి షేక్ సలీమ్‌పాషా, 2వ బహుమతి జి.తనీష్, 3వ బహుమతి మహీధర్, విజేతలు వివరాలు కళాశాల విభాగం 1వ బహుమతి షేక్ సమీర్, 2వ బహుమతి పి.రాధిక, 3వ బహుమతి కె.గాయత్రి విజేతలకు పూర్ ఫౌండేషన్ సేవా సొసైటీ తరపున అభినందనలు తెలియజేశారు.